# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

మంగళవారం, 26 ఆగస్టు 2026 | www.tmedia.net.in | సంపుటి : 01 | సంచిక : 235

## ఒకే ఓవర్లలో 2 వికెట్లతో చెలరేగిన బుడ్డోడు..
## సెలబ్రేషన్స్ చూస్తే ఫిదానే..!



భారీ సిక్సర్లతో బౌలర్ల వెన్నులో వణుకు పుట్టించే 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ.. ప్రస్తుతం తన బౌలింగ్ తో బ్యాటర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోనే వైస్ కెప్టెన్‌గా వైభవ్, బ్యాటింగ్ లో తుస్సుమన్నాడు. కానీ, నార్త్ ఈస్ట్ జోన్‌పై తన స్పిన్ బౌలింగ్‌తో చెలరేగి ఒకే ఓవర్‌లో 2 వికెట్లు తీసి సత్తా చాటాడు. దింతో బుడ్డోడు బ్యాటింగ్ లోనే కాదు, బౌలింగ్, ఫీల్డింగ్ లోనూ ఆరితేరసోయాడంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

• మరిన్ని విశ్లేషాలు లోపల...

## భారత షట్లర్ల దూకుడు..



భారత మహిళా షట్లర్లు గాయత్రి గోపిచంద్, త్రీసా జాలీ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో దూసుకెళ్లారు. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియనషిప్‌లో పతకంతో మెరిసిన ఈ జంట ఏకంగా 12 స్థానాలు ఎగబాకింది. ఈ మెగా టోర్నమెంట్‌లో సంచలన విజయాలతో కాంస్యం గెలవడం ద్వారా 27వ స్థానం సాధించింది గాయత్రి-త్రీసా జోడి.

## రాయన్‌కు రెండు స్వర్ణాలు



హైదరాబాద్; ఆట ప్రతినిధి: తెలంగాణ బిగ్‌బోర్ షూటింగ్ చాంపియనషిప్‌లో హైదరాబాద్ యువ షూటర్ రాయన్ ఫైసల్ యూసుఫుద్దిన్ రెండు స్వర్ణాలతో పాటు సరికొత్త స్టేట్ రికార్డుతో సత్తా చాటాడు. జూనియర్ మెన్ 300మీ రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో రాయన్ 287/300 స్కోరుతో స్టేట్ రికార్డు బ్రేక్ చేస్తూ స్వర్ణం అందుకున్నాడు.



## ఆశలు ఆవిరి అర్జెంటీనా చేతిలో భారత్ చిత్తు

ఐదు దశాబ్దాలుగా హాకీ ప్రపంచికప్‌లో అందని ద్రాక్షగా ఊరిస్తున్న ట్రోఫీ కల మరోసారి నెరవేరలేదు. ఈసాలైనా మన ప్లేయర్లు టైటిల్ కరువు తీర్చేస్తారని ఆశించిన భారత హాకీ అభిమానులకు మళ్లీ నిరాశే ఎదురైంది. సెమీస్ రేసులో నిలవాలంటే అర్జెంటీనాపై కనీసం మూడు గోల్స్ తేడాతో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ 3-5తో ఓటమిపాలై సెమీస్ రేసు నుంచి నిష్క్రమించింది.



| మ్యాచ్ ఫలితం | |
|---|---|
| అర్జెంటీనా | 5 |
| భారత్ | 3 |

## సినిమా, వినోదం విశేషాలు

### 'విజయ్ సినిమాల్లోనే కాదు - రాజకీయాల్లోనూ ఓ ట్రెండ్ సెట్ చేశారు'



తాము కోలీవుడ్ స్టార్, తమిళనాడు సీఎం విజయ్‌ను చూసి ఎంతో నేర్చుకున్నామని రాకింగ్ స్టార్ యష్ అన్నారు. ప్రజా సేవపై విజయ్‌కు ఉన్న కమిట్‌మెంట్ చాలా గొప్పదని యష్ కొనియాడారు. చెన్నైలో జరిగిన 'టాక్సిక్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ గురించి యష్ కీలక కామెంట్స్ చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా వేదికగా తెగ వైరల్ అవుతున్నాయి.

### 'పెద్దమ్మ చూస్తుందిదా! యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ'



యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వ పర్యవేక్షణలో PVCU నుంచి వస్తున్న 'మహాకాళి' గ్లింప్స్ వీడియో సోమవారం విడుదలైంది. పౌరాణిక గాథలకు సినిమాటిక్ హంగులను అద్దుతూ బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించిన ప్రశాంత్ ఇప్పుడు మహాకాళితో రానున్నారు. తాజా గ్లింప్స్‌లో శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్నా నటన హైలైట్‌గా నిలిచింది. ఆయన వాయిస్‌లోని ఇంటెన్స్, బేస్ కొత్త అనుభూతినిస్తున్నాయి.